batukammanews.com
TEL/2019/78873

బతుకమ్మ

2 నవంబర్ 2026
సోమవారం

తాజా వార్తల సద్దిమూట





2 లో

నిరసనలతో వేడెక్కిన ఢిల్లీ రాజకీయం

ఢిల్లీలో రాజకీయ వాతా వరణం హీటెక్కింది. బీజేపీ, కాంగ్రెస్ పోటాపోటీ నిరసనలకు తెరతీసి నగర వీధులు దద్దరిల్లేలా చేశాయి. సీ ఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాం డ్ చేస్తూ కాంగ్రెస్ సారథ్యంలోని ఇం డి కూటమి పార్టీలు ఓట్ చోరీ మార్చ్ నిర్వహిం చాయి. మరోవైపు, కాంగ్రెస్ ను టార్గెట్ చేసేందుకు బీజేపీ 1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్ల బాధితుల సంస్మరణా ర్థంగా మరో ర్యాలీకి నిర్వ హించింది.కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సారథ్యంలో ఇండి కూటమి పార్టీలు ఛలో ఢిల్లీ ర్యాలీలో పాల్గొన్నా యి. రామ్‌లీలా మైదానం వరకూ నిర్వహించాయి. నాలీ నగర్ బస్‌స్టాప్ నుంచి తిలక్ నగర్ వరకూ బీజేపీ ర్యాలీ నిర్వహించింది. 1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్ల బాధితుల కోసం ఉద్దేశించిన రోజున కాంగ్రెస్ తన పొలిటల్ ప్రోగ్రామ్ ప్రారంభించిందని బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది.ప్రతిపక్షాల మార్చ్ మధ్యాహ్నం మింటో రోడ్-కాన్నాట్ ప్లేస్ ప్రాంతంలో ప్రారంభమైంది.

– ఇంటర్నెట్ డెస్క్



తెలంగాణకు మోదీ ఏం ఇచ్చారు?

కేటీఆర్ ప్రశ్న

- కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై ఆదిలాబాద్ ప్రజలకు అన్యాయం చేస్తున్నాయని విమర్శ..
- సీసీఐ ఫ్యాక్టరీ పునఃప్రారంభం, రెండు వేల ఉద్యోగాల హామీపై నిలదీత ..
- సోయా, పత్తి కొనుగోళ్లలో రైతులకు అన్యాయం జరుగుతోందని ఆరోపణ
- తెలంగాణకు మెడికల్, నర్సింగ్ కాలేజీలు, జాతీయ ప్రాజెక్టులు ఇవ్వలేదని వ్యాఖ్య...
- పరిశ్రమలను గుజరాత్‌కు తరలిస్తున్నారని కేంద్రంపై విమర్శ..

2 లో


బాన్సువాడలో నాటు బాంబుల పేలుడు..

- ఆరుగురికి గాయాలు.
- పందుల వేట కోసం నిల్వ ఉంచిన నాటు బాంబులుపేలి ఘటన.
- ఇద్దరి పరిస్థితి విషమం



కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణం లోని ఎర్రమన్ కచ్చా ప్రాం తంలో ఆది వారం భారీ పేలుడు సంభవిం చింది. దాసరి లక్ష్మయ్య ఇంటి వద్ద మోపెడ్‌లో పందుల వేట కోసం నిల్వ ఉంచిన నాటు బాంబులు ఒక్కసారిగా పేలడంతో తీవ్ర కలకలం రేగింది.ఈ ఘటనలో దాసరి లక్ష్మయ్యతో పాటు మరో ఐదుగురు గాయ పడగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పేలుడు ధాటికి గాయపడిన వారిని వెంటనే బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందు కున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీ లించారు. నాటు బాంబులు అక్కడికి ఎలా వచ్చాయి? ఎవరు నిల్వ ఉంచారు? అనే కోణాల్లో విచారణ చేపట్టారు. ఈ పేలుడు ఘటనతో ఎర్రమన్ కచ్చా ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు.

– బాన్సువాడ, బతుకమ్మ



- బడా మిల్లర్‌ను కూడా రిమాండ్‌కు పంపిన కోర్టు. .
- ముగిసిన మరికొందరు మిల్లర్ల సిఐడి కస్టడీ. . .
- రేపో మాపో సిఐడి విచారణకు సివిల్ సప్లై అధికారులు

14 డిసిఎస్ఓ శ్రీకాంత్ రెడ్డికి రోజుల రిమాండ్

2 లో

కస్టం మిల్లింగ్ రైస్ కుంభకోణం తో పాటు, ఎఫ్సిఐ కి సన్నబియ్యం కు బదులు దొడ్డు బియ్యం అంటగట్టిన కేసులో అరెస్టైన నిజామాబాద్జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీకాంత్ రెడ్డి కి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్విధించింది. సిఐడి అధికారులు డిఎస్ఓ శ్రీకాంత్ రెడ్డిని అరెస్ట్ చేసి ఆదివారంఉదయం న్యాయమూర్తి ఎదుట హాజరు పరుచగా రిమాండ్ కు పంపినట్లు అధికారులు తెలిపారు.డిసిఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి గత కొన్ని రోజులుగా సెలవులో ఉండగానే సిఐడి విచారణజరగడం, వారు ఇచ్చిన ఆధారాలతో ఆయనను సస్పెండ్ చేస్తు రాష్ట్ర కమీషనర్ స్టీఫెన్రవీంద్ర ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. సిఐడి కస్టడీలో ఉన్న ముగ్గురుమిల్లర్లు ఇచ్చిన సమాచారం మేరకు నిజామాబాద్ జిల్లా బోధన్ కు చెందిన ప్రముఖ విద్యాదైస్ మిల్ యజమాని కిషోర్ ఇనానీ అరెస్ట్ చేసి జడ్జీ ముందు ప్రవేశపెట్టగా అతనికికూడా 14 రోజుల రిమాండ్ కు తరలించారు. గత నెల 29న సిఐడి అధికారులు విచారణ నిమిత్తం కోర్టు అనుమతి తో తీసుకున్న ముగ్గురిమిల్లర్ల కస్టడీ ముగిసింది.

– నిజామాబాద్, బతుకమ్మ

డిసిఎస్ఓ శ్రీకాంత్ రెడ్డికి 14 రోజుల రిమాండ్

అదివారం వారిని తిరిగి జైలుకు పంపించారు. ఈ కేసులోఇప్పటికే 6 గురు మిల్లర్ల పై కేసులు నమోదు కాగా 4 అరెస్ట్ అయిన విషయం తెలిసిందే.ముగ్గురు బెయిల్ పోందగా ముగ్గురిని అధికారులు విచారించారు. తాజాగా సి ఎం ఆర్ బకాయిలకేసులతో పాటు మిల్లులను తనిఖీలలో నిర్లక్ష్యం, ఎఫ్ సిఐ కి సి ఎం ఆర్ అప్పగింతలోసర్టిపై చేసిన వ్యవహరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి అరెస్ట్అయిన విషయం తెలిసిందే. ఇక డిఎం తో పాటు ఇతర అధికారులను విచారించే అవకాశాలుఉన్నాయి. అరెస్ట్ లు పూర్తయిన తరువాత కోర్టు అనుమతితో కస్టడీ కోరే అవకాశం లేకపోలేదు. నిజామాబాద్ జిల్లాలో దాదాపు 54 మంది మిల్లర్ల నుంచి రావాల్సిన సి ఎం ఆర్బకాయిల కోసం సిఐడీ ని ప్రభుత్వం రంగంలోకి దించడంతో జిల్లాలో రైస్ మిల్లర్లుఅజ్ఞాతంలోకి వేళ్లిపోయారు. అందులో చాల మంది రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంఆశ్రయించగా అ కేసు సోమవారం విచారణకు రానుంది. ఈ కేసులో కోర్టు తీర్పు కోసం అటు ప్రభుత్వంతో పాటు సిఐడి కూడా ఆసక్తిగా ఎదురుచూస్తుంది. కోర్టు తీర్పు ప్రకారం మిల్లర్లు చర్యలకు సిఐడి సిద్ధమైంది. సిఐడివిచారణ నేపథ్యంలో పౌరసరఫరాల శాఖలో మరి కొంత మంది అధికారుల సీట్లకు ఎసరు వచ్చేఅవకాశం ఉంది.

తెలంగాణకు మోదీ ఏం ఇచ్చారు?

కేటీఆర్ ప్రశ్న

ఆదిలాబాద్: తెలంగాణకు ప్రధాని నరేంద్ర మోదీ ఏం ఇచ్చారని, రాష్ట్ర ప్రజలు బీజేపీకి ఎందుకు ఓటేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఆదిలాబాద్ రైతు గర్జన సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ నేతలు ఒక్కటై ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దోపిడీకి పాల్పడుతున్నా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మౌనంగా ఉంటోందని విమర్శించారు. బడే బాయ్, చోటే బాయ్ ఒక్కటై వ్యాపారాలు చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ఆదిలాబాద్‌లో బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీ ఉన్నప్పటికీ సీసీఐ ఫ్యాక్టరీ పునఃప్రారంభం కోసం ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. సీసీఐని తుక్కు కింద అమ్ముతున్నా ప్రజాప్రతినిధులు స్పందించడం లేదన్నారు. గతంలో సీసీఐని ప్రారంభించి రెండు వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని అమిత్ షా హామీ ఇచ్చారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం సోయా కొనుగోలు చేయడం లేదని, కేంద్ర ప్రభుత్వం పత్తి కొనుగోళ్లలో రైతులకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. యూరియా, పత్తి కొనుగోళ్లకు యాప్‌లు తీసుకొచ్చి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ 13 ఏళ్ల పాలనలో తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, నవోదయ పాఠశాల లేదా జాతీయ ప్రాజెక్టు ఇచ్చారా అని ప్రశ్నించారు. ప్రత్యేక ప్యాకేజీ కూడా ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణలోని పరిశ్రమలను గుజరాత్‌కు తరలిస్తున్నారని ఆరోపించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటూ సీసీఐ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ హామీలను నమ్మకుండా ఆదిలాబాద్‌కు ఆ పార్టీల వల్ల జరిగిన ప్రయోజనాలు, నష్టాలపై ప్రజలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.

నిరసనలతో వేడెక్కిన ఢిల్లీ రాజకీయం

సర్ కారణంగా ఓటర్ల జాబితాలో తలెత్తిన లోపాలను సవరించడంతో పాటు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణం రాజీనామా చేయాలని కాంగ్రెస్ నేతలు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గే, ఎస్సీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ తదితర ముఖ్యనేతలు పాల్గొన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు తాము ఉద్యమాన్ని చేపట్టినట్టు కాంగ్రెస్ ప్రకటించింది. ఎన్నికల సంఘం పనితీరుపై కూడా పలు ప్రశ్నలు సంధించింది. ఎన్నికల ప్రక్రియ సమగ్రతపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని పేర్కొంది.

సిక్కు వ్యతిరేక అల్లర్ల బాధితులకు సంఘీభావంగా..

1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్ల బాధితులకు సంఘీభావంగా పశ్చిమ ఢిల్లీలోని హరినగర్ బస్‌స్టాప్ నుంచి తిలక్‌నగర్ మెట్రోస్టేషన్ వరకూ బీజేపీ ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, పార్టీలోని ఇతర పెద్దలూ పాల్గొన్నారు. సిక్కు వ్యతిరేక అల్లర్ల బాధితులకు సంఘీభావంగా కార్యక్రమాలు జరుగుతున్న రోజే కాంగ్రెస్ మరో నిరసన కార్యక్రమానికి తెరతీయడంపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.పోటాపోటీ నిరసన కార్యక్రమాల నేపథ్యంలో ఢిల్లీలో పోలీసులు పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టారు. రామ్‌లీలా మైదానంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేయడంతో పాటు డ్రోన్లు, సీసీటీవీ కెమెరాలతో నిఘా పెంచారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లలో పారామిలిటరీ సిబ్బంది కూడా పాలుపంచుకున్నారు.

బాలికను చంపిన రాక్షసుడు ఎదురు కాల్పుల్లో చిక్కాడు



వెబ్ న్యూస్, బతుకమ్మ : అనంతపురం జిల్లా రాప్తాడు హైస్కూల్లో టెన్త్ క్లాస్ బాలికపై దాడి చేసి రంపంతో ఆ బాలికను ఘోరంగా నరికిన హేమంత్ అనే ఉన్మాదిని పోలీసులు ఆత్మకూరు అడవుల్లో కనుగొన్నారు. ఆ బాలికపై స్కూల్లో రంపంతో దాడి చేసిన తర్వాత తప్పించుకు తిరుగుతున్న హేమంత్ అడవిలో ఉండగా పోలీసులను చూసి వారిపై కాల్పులు జరిపే ప్రయత్నం చేశాడు. దీంతో పోలీసులు, జరిపిన ఎదురు కాల్పుల్లో అతడు తీవ్రంగా గాయపడ్డాడు..ఆ రాక్షసుడిని పోలీసులు హాస్పిటల్ లో చేర్పించేందుకు తీసుకొస్తున్నారు..

భారీ సైబర్ ట్రేడింగ్ మోసం

రూ.24.76 కోట్లు కొల్లగొట్టిన కేటుగాడు

3 చోట్ల ఈడీ మెరుపు దాడులు

హైదరాబాద్, బతుకమ్మ:నగరంలో సంచలనం సృష్టించిన రూ.24 కోట్ల భారీ సైబర్ ట్రేడింగ్ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కొరడా ఝుళిపించింది. హైదరాబాదులోని మూడు కీలక ప్రాంతాల్లో అధికారులు ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ప్రధాన నిందితుడు అలంరాజు సత్యనారాయణ మూర్తికి చెందిన నివాసాలు, వ్యాపార కార్యాలయాలే లక్ష్యంగా ఈ సోదాలు కొనసాగాయి. నకిలీ ట్రేడింగ్ వెబ్‌సైట్‌తో వల స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెడితే స్వల్ప కాలంలోనే భారీ లాభాలు వస్తాయంటూ నిందితుడు బాధితులకు ఆశ చూపించాడు. ఫోన్ కాల్స్, సోషల్ మీడియా మెసేజ్‌ల ద్వారా నిమేష్ అనే బాధితుడిని సంప్రదించి, ఓ నకిలీ వెబ్‌సైట్ ద్వారా ట్రేడింగ్ చేయాల్సిందిగా నమ్మించాడు. బాధితుడిని పూర్తిగా బురిడీ కొట్టించి విడతల వారీగా ఏకంగా రూ.24,76,21,042 వసూలు చేశాడు. తీరా అసలు పెట్టుబడితో పాటు రావాల్సిన లాభాలను సైతం తిరిగి ఇవ్వకుండా మొహం చాటేశాడు.2023 మే 23 నుంచి 2024 మే 27 మధ్య కాలంలో నిందితుడు ఏకంగా రూ.26.02 కోట్ల మేర మోసపూరిత లావాదేవీలు సాగించినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. దర్యాప్తు సంస్థల నిఘా నుంచి తప్పించుకునేందుకు, డబ్బు మూలాలను దాచేందుకు పలు 'మ్యూల్' బ్యాంకు ఖాతాల ద్వారా నిధులను మళ్లించాడు. ఆ సొమ్ముతో తన కుటుంబ సభ్యులు, ఉద్యోగుల పేర్లతో పలు వ్యాపార సంస్థలను



ప్రారంభించాడు. 'ఆశ్రిత ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్' పేరిట హైదరాబాద్‌లో లగ్జరీ విల్లా ప్రాజెక్టును మొదలుపెట్టడంతో పాటు దీ= ఇండస్ట్రీస్, వెలుగు ట్రేడింగ్ కంపెనీ, ఆశ్రిత మెగా సొల్యూషన్స్ పేర్లతో షెల్ కంపెనీలను నడిపినట్లు తేలింది.సోదాల సందర్భంగా నిందితుడి నివాసం నుంచి రూ.6.40 లక్షల నగదును ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి చెందిన 11 బ్యాంకు ఖాతాల్లో ఉన్న సుమారు రూ.14 లక్షల బ్యాలెన్స్‌ను తక్షణమే ఫ్రీజ్ చేశారు. వీటితో పాటు మోసపు సొమ్ముతో సమకూర్చుకున్న సుమారు రూ.5 కోట్ల విలువైన ప్లాట్లు, విల్లాను అధికారులు గుర్తించారు. తనిఖీల్లో లభించిన కీలక డాక్యుమెంట్లు, డిజిటల్ ఆధారాలను అధికారులు స్వాధీనం చేసుకుని లోతుగా విచారణ కొనసాగిస్తున్నారు.

నేడు వినాయక్ నగర్ ఫీడర్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ:
నిజామాబాద్ నగరంలో 33/11 కేవీ రైతు బజార్ ఇండోర్ సబ్‌స్టేషన్, రైలు కొరకు టవర్స్ బిగించే క్రమంలో 33/11 కె.వి వినాయక్ నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ వినాయక నగర్ 2 ఫీడర్ లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది అని నిజామాబాద్ టౌన్ ఎడిఇ 3 వినోద్ తెలిపారు. పూ లాంగ్ పాత బ్రిడ్జి నుంచి పూలాంగ్ చౌరస్తా వరకు హనుమాన్ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు అని విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, ముందస్తు ఏర్పాట్లు చేసుకుని, విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా కోరారు.

కేటీఆర్‌కు ఆర్మూర్‌లో

అపూర్వ స్వాగతం

– కేటీఆర్‌కు ఆర్మూర్‌లో అపూర్వ స్వాగతం

– భారీ బైక్ ర్యాలీతో కదిలిన బీఆర్ఎస్ శ్రేణులు



ఆర్మూర్, బతుకమ్మ:ఆదిలాబాద్ రైతు గర్జన సభకు వెళ్తూ మార్గమధ్యంలో గల ఆర్మూర్ పట్టణానికి చేరుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి భారీ సంఖ్యలో పార్టీ నేతలు ,కార్యకర్తలతో కలిసి ఘనస్వాగతం పలికారు. అదివారం ఆర్మూర్ నియోజకవర్గం నలుమూలలతో పాటు పట్టణం నుంచి పెద్ద ఎత్తున కదిలిన బీఆర్ఎస్ శ్రేణులు జీవన్ రెడ్డి నాయకత్వంలో ఆర్మూర్ బైపాస్ రోడ్డు వద్దకు చేరుకున్నారు. కేటీఆర్ వాహనశ్రేణి ఆర్మూర్ బైపాస్ రోడ్డు వద్దకు రాగానే కేటీఆర్ ను జీవన్ రెడ్డితో పార్టీ నేతలు కేటీఆర్ ను గజమాలతో సత్కరించి ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. అక్కడి నుంచి పార్టీ శ్రేణుల కోలాహలం మధ్య సాగిన బైక్ ర్యాలీ అగ్రభాగాన కేటీఆర్ వాహన శ్రేణి ముందుకు కదిలి మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి





నివాసానికి చేరుకున్నారు. అనంతరం లంచ్ చేసిన తర్వాత కేటీఆర్ అక్కడి నుంచి ఆదిలాబాద్ రైతు గర్జన సభలో పాల్గొనేందుకు వెళ్లారు. తన నాయకత్వంలో కేటీఆర్ కు స్వాగత కార్యక్రమం సక్సెస్ కావడంతో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేయడమే కాక పార్టీ శ్రేణుల నిబద్ధతను అభినందించారు.

సమాజ మార్పు కోసం పోరాడిన అమరవీరులకు విప్లవ జోహార్లు





నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : అమరవీరుల సంస్మరణ సభను సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు పోరాటం ద్వారానే సమాజంలో మార్పులు -అభివృద్ధి జరిగిందని, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నిస్తే జైల్లో వేయడం బూటకపు ఎన్కౌంటర్లు చేయడం అలాంటి స్థితి నుండి నేడు తప్పులను ప్రశ్నిస్తే అర్బన్ నక్సల్స్ అని ప్రశ్నించే వారిపై ఉపచట్టాలు పెట్టి జైల్లో నిర్బంధిస్తున్నారనీ, వీటన్నిటికీ కారణం సమాజంలో ఉన్న అసమానతలు తొలగించాలని,బ్యాంకులను జాతీయం చేసినట్లు ఆస్తి అనేది అందరికీ ఒకేలాగా ఉండాలి శ్రమకు తగ్గ ఫలితం ఉండాలని అడిగినందుకు పాలకులు నాడు నేడు ఏదో పేరుతో కేసులు పెట్టి జైల్లో వేయటం పరిపాటిగా మారిందనీ,ఎంతోమంది కమ్యూనిస్టు నాయకులు భూమి??భుక్తి??విముక్తి పోరాటాలు చేసి వేల ఎకరాల భూములు ప్రజలకు పంచిపెట్టారు. ఇండ్లు లేని వారికి ఇండ్లు ఇప్పించిన ఘనత కమ్యూనిస్టుల పోరాటం వలనే అని, విద్య లేని వారికి విద్య కావాలని పోరాడి ఈరోజు సౌకర్యవంతంగా ప్రభుత్వ హాస్టల్స్ తయారు కావడానికి విద్యార్థి ఉద్యమ పోరాటాలే అని గుర్తు చేశారు. ఆటవిక కాలం నుండి నేటి వరకు అనేక మార్పులు వచ్చాయి అంటే కమ్యూనిస్టుల నాయకత్వాన జరిగిన పోరాటాల వలనే అని అన్నారు. దోపిడి, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి నేల కోరిన దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ,చంద్ర పుల్లారెడ్డి, పోట్ల రామ నర్సయ్య, నిజామాబాద్ జిల్లాకు చెందిన జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ లాంటి ఎంతోమంది ఉద్యమంలో పోరాడి అమరులయ్యారు.ఏదైనా కమ్యూనిస్టుల పోరాటాలు త్యాగాల వలన సమాజంలో మార్పులు వచ్చాయని అభివృద్ధి జరిగిందని అన్నారు. జిల్లాలో సింగూరు జలాల కోసం. రెండు గ్లాసుల పద్ధతికి వ్యతిరేకంగా అంటరానితరం కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి వాడినే బద్దలు కొట్టింది కమ్యూనిస్టు పార్టీనే జిల్లాలో తెలంగాణ యూనివర్సిటీ సాధనలో మెడికల్ కాలేజ్ సాధనలో బాసర ట్రిబుల్ ఐటీ సాధనలో పోరాటాల్లో కమ్యూనిస్టులు ఉండడం వలనే సాధ్యమైందని అన్నారు.ఈ జిల్లాలో మెడికల్ విద్యార్థుల ప్రయోగాలకు డెడ్ బాడీల కొరత ఉంటే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 20 మంది శరీర అవయవాల అందజేత, లయన్స్ కంటి వారికి కండ్ల ను దానం ఇచ్చిన ఘనత ఈ జిల్లా కమ్యూనిస్టు పార్టీదే అని గుర్తు చేశారు.అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పరుచూరి శ్రీధర్, నిజామాబాద్ నగర కార్యదర్శి నీలం సాయిబాబా, మాక్లూర్ మండల కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి,మోపాల్ మండల కార్యదర్శి బండమీద నర్సయ్య, జిల్లా అధ్యక్షుడు వేల్పూరు భూమయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు అరుణరేఖ, ఆకుల అరుణ,సరిత, శివకుమార్, రమేష్, జన్నారపు రాజేశ్వర్, లక్ష్మీ, సంజన,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ అధ్వానంగా తయారైంది

నిజామాబాద్ నగర అభివృద్ధి కమిటీ



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ ఆర్టీసీ బస్టాండ్ అనేక సమస్యలతో అధ్వానంగా తయారయ్యిందని, మురికి కూపం గా మారి ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారని నిజామాబాద్ నగర అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు దేకొండ యాదగిరి ఆరోపించారు. ఆదివారం నగర అభివృద్ధి కమిటీ ప్రతినిధులు నిజామాబాద్ ఆర్టీసీ బస్టాండ్ లో నెలకొన్న పరిస్థితులను అధ్యయనం చేశారు.ఎంట్రన్స్ నుండి పెద్ద పెద్ద గుంతలతో ప్రాణాంతకంగా మారాయని, వాహనదారులు భయం గా లోపలికి రావాల్సి వస్తోందని,ఎలాంటి పార్కింగ్ స్థలాలు లేవని, మరుగుదొడ్లు నిర్వహణ అధ్వానంగా ఉన్నాయని, అధికారులు పట్టించుకుంటున్నట్లుగా లేదని వారు ఆరోపించారు. చుట్టూతా ఓపెన్ డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని రాత్రిపూట ప్రయాణికులకు ప్రాణాంతకంగా ఆ గుంతలు మారాయని ఆరోపించారు. ప్రతినిధి బృందం బస్టాండు మొత్తం పరిశీలించారు. ప్రయాణికులకు స్వచ్ఛమైన తాగునీరు అందటం లేదని, లక్షలాది రూపాయలు వివిధ మార్గాల ద్వారా ఆదాయం వస్తున్న బస్టాండును మాత్రం మురికి కూపం గా మార్చారని ఆరోపించారు. ప్రయాణికులకు కూర్చునేందుకు కూడా సరైన వసతులు లేవని, వేలాదిమంది ప్రయాణిస్తున్నటువంటి బస్టాండ్ లో వాటర్ ట్యాంక్ లేకపోవటం, బోర్వెల్ 24 గంటలు నడుస్తూనే ఉంటుందని నీరు వృధాగా పోతున్నా కూడా జాగ్రత్తలు తీసుకోవడం లేదని ఆరోపించారు హోర్డింగ్ కోసం ఇరుకుగా ఉన్న బస్టాండ్లో ఎక్కువ స్థలాన్ని కేటాయించటం వలన ఇరుకుగా మారిందని వారు ఆరోపించారు. కాలక్షేపానికి బస్టాండ్ లో టీవీలు లేవు. ప్లాట్ ఫామ్ లన్ని అశుభ్రతతో, గోడలకు బూజుబట్టి ఉన్నాయి. కూర్చునేందుకు సీట్లు కూడా సక్రమంగా లేవు. నగర అభివృద్ధి కమిటీ అధ్యయన కమిటీలో ప్రధాన కార్యదర్శి కే. రామ్మోహన్రావు ప్రతినిధులు డాక్టర్ రవీంద్రనాథ్ సూరి, బాస రాజేశ్వర్, వెంకటేశ్వరరావు, ఉమాకాంత్, భూపతి రావు, లక్ష్మీనారాయణ, మధుసూదన్, గంగాధర్,?ఈ వి ఎల్ నారాయణ, ప్రసాద్ రావు, లావు వీరయ్య, సాదుద్దీన్,సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లలో ఉపాధ్యాయులకు

010 పద్దు క్రింద వేతనాలు చెల్లించాలి





టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ సురేష్

నిజామాబాద్ సిటి, బతుకమ్మ: మోడల్ స్కూల్ లలో పనిచేసే ఉపాధ్యాయులకు 010 పద్దు క్రింద వేతనాలు చెల్లించాలనీ,ఆయా పాఠశాలలో పనిచేసే ఫిజికల్ డైరెక్టర్లను రెగ్యులరైజ్ చేస్తూ వేతన స్కేలు అమలు చేయాలనీ,విధి. నిర్వహణలో మరణించిన ఉపాధ్యా య కుటుంబాలకు కారుణ్య నియా మకం కింద ఉద్యోగ అవకాశం కల్పించాలనీ టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ సురేష్ డిమాండ్ చేశారు. అదివారం జిల్లా కేంద్రం లోతెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యదర్శి గోదారి అరవింద్ అధ్యక్షతన నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ సురేష్ మాట్లాడుతూ ... సర్వీసు నిబం ధన ల ప్రకారం పదోన్నతులు కల్పించాలనీ,ఉపాధ్యాయులకు మెడికల్ రియంబర్స్మెంట్ న్యూ హెల్త్ కార్డులు అందజేయాల నీ,మోడల్ స్కూల్ లను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా మార్చే ప్రక్రియను విరమించు కోవాలనీ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆర్మూర్, నిజామా బాద్ రూరల్,నందిపేట్,డిచ్ పల్లి ,మోపాల్,మాక్లూర్,కమ్మర్ పల్లి, పోతంగల్, వర్ని కమిటీ బాధ్యుల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం,సౌత్ మండల అధ్యక్షులు గోపి,కార్యదర్శి నరేందర్ మహేష్ గంగాధర్,ప్రవీణ్ గంగాదాస్ అప్పా రావు మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



ఇందూర్, బతుకమ్మ : నిజామాబాద్ నగరం లోని కోటగల్లి మాల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. కోటగల్లి మాల సంఘం నుంచి ప్రారంభమైన బోనాలు మొదట పోత లింగయ్య గుడి బయలుదేరి తర్వాత కోట గల్లి లోని మైసమ్మ గుడి చివరగా పోచమ్మ గల్లి లోని పోచమ్మ గుడి వరకు చేరింది. ఈ సందర్భంగా కోటగల్లి మాల సంఘం అధ్యక్షులు నల్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సక్కీ సతీష్ మాట్లాడుతూ పంటలు చేతికి వచ్చిన తర్వాత జరుపుకునే తొలి పండుగ బోనాల పండుగ అని అన్నారు. గతంలో అంటువ్యాధులు వ్యాపించినప్పుడు అమ్మవారి ఆగ్రహం వల్లే ఇవి వచ్చాయని నమ్మి ఆమెను శాంతింపజేయడానికి బోనాలు సమర్పించేవారని తెలిపారు. అమ్మవారిని వేడుకునేందుకు బోనాలు తీసామని వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి చెక్క సాగర్, ముఖ్య నల హాదారులు సుంకరి నారాయణ, నాయకులు నల్ల రాజారావు, సక్కీ శేఖర్, నల్ల గంగాధర్, తాటి పోచయ్య, సుంకరి అబ్బయ్య, సక్కి వేణు, సాధు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ రైతు గర్జన సభకు

బాన్సువాడ బీఆర్ఎస్ శ్రేణుల తరలింపు

వివిధ గ్రామాల నుంచి భారీగా తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు



బాన్సువాడ, బతుకమ్మ : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు గర్జన మహాసభకు బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.ఆదివారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఆధ్వర్యంలో చలో ఆదిలాబాద్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా బాన్సువాడ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆదిలాబాద్‌కు బయలుదేరారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపై నిర్వహిస్తున్న ఈ మహాసభలో పాల్గొనేందుకు పార్టీ శ్రేణులు ఉత్సాహంగా తరలివెళ్లినట్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ తెలిపారు. రైతుల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న ఈ మహాసభకు మద్దతుగా బాన్సువాడ నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లినట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పోరాటం...

- ఢిల్లీలో 'ఓట్ బచావో - దేశ్ బచావో' నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : దేశంలో ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ హక్కులు, ఓటు హక్కు పరిరక్షణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన 'ఓట్ బచావో -- దేశ్ బచావో' నిరసన కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరు చంద్ర శేఖర్, ఉప సర్పంచ్ షేక్ నిస్సార్, నాయకులు కాసుల ఉమా మహేశ్వర్, మాజీ ఎంపీటిసి గౌస్ పాల్గొన్నారు. ఆదివారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ నుంచి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా రాంలీలా మైదానానికి బయలుదేరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది, దాని పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నిరసనలో పాల్గొన్నారు

హైదరాబాద్ హైటెక్ మారథాన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ ప్రతిభ

42.195 కిలోమీటర్ల ఫుల్ మారథాన్‌ను 6 గంటల 18 నిమిషాల్లో పూర్తి



హైదరాబాద్, బతుకమ్మ : హైదరాబా ద్‌లో ఎన్‌ఈబీ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన హైటెక్ మారథాన్‌లో నిజామాబాద్ విజి లెన్స్ అండ్ ఏపీటీఎస్ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్ పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న డి. సుధాకర్ ఫుల్ మారథాన్‌లో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు. మొత్తం 42.195 కిలోమీటర్ల దూరాన్ని 6 గంటల 18 నిమిషాల్లో విజ యవంతంగా పూర్తి చేశారు. ఇది ఆయన జీవితంలో రెండవ ఫుల్ మారథాన్ కావడం విశేషం.ఈ ఏడాది ఇప్పటివరకు రెండు హాఫ్ మార థాన్లు, రెండు ఫుల్ మారథాన్లు పూర్తి చేసి తన పరుగుల ప్రస్థానంలో మరో మైలురాయిని అధిగమిం చారు. పోలీస్ శాఖ లో బాధ్యతాయుతమైన విధులు నిర్వహిస్తూనే శారీరక దృఢత్వం, ఆరోగ్యం, క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ పరుగును తన జీవితంలో భాగంగా చేసుకున్నారు. పరుగులు కేవలం పతకాలు, రికార్డుల కోసం మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలి, మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి ఎంతో ఉపయోగపడ తాయని సుధాకర్ అభిప్రాయపడ్డారు. విధి నిర్వహణతో పాటు ఫిట్‌నె స్‌కు సమయం కేటాయిస్తూ యువతకు ఆరోగ్యం, క్రమశిక్షణ, పట్టు దల ప్రాముఖ్యతను తెలియజేయడమే తన విలేజ్2విజన్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి బీజేపీ నాయకుల పరామర్శ

ఇందిరమ్మ ఇళ్లు, రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి



జుక్కల్, బతుకమ్మ : రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బస్సా పూర్ గ్రామానికి చెందిన జాలయ్య కుటుంబాన్ని బీజేపీ నాయ కులు పరామర్శించారు. ఎస్సీ మోర్చా కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రేవన్, కా మారెడ్డి జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ రాథోడ్ సునిత బాధిత కుటుంబాన్ని కలిసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సం ద ర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రేవన్ మాట్లాడుతూ జాలయ్య కుటుంబం తీవ్ర విషాదంలో ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియాను ప్ర భుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ప్రభు త్వాన్ని కోరారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామని బీజేపీ నాయకులు భరోసా కల్పించారు. కష్టకాలంలో కుటుంబానికి ప్రభుత్వం, ప్రజాప్ర తినిధులు అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మం డల అధ్యక్షుడు బాలాజీ, బాలాజీ ముదిరాజ్, పవన్, బసవరాజు, ప్రశాంత్ పటేల్, మాధవ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీబీ పాటిల్ జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ

జుక్కల్, బతుకమ్మ : జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ జన్మదినాన్ని పురస్కరించుకుని జుక్కల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ మోర్చా కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రేవన్, మహిళా మోర్చా కామారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ రాథోడ్ సునీత రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బీబీ పాటిల్ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో మారుతి జిల్లా సెక్రెటరీతో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జలమండలి ఉద్యోగులకు సీఎం శుభాకాంక్షలు



హైదరాబాద్, బతుకమ్మ : హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు 37వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోర్డు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గత 37 సంవత్సరాలుగా హైదరాబాద్ ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడంతో పాటు, మురుగునీటి నిర్వహణ సేవలను కల్పించడంలో హెచ్‌ఎండబ్ల్యూఎస్–ఎస్ బి కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. నగర అభివృద్ధి, ప్రజారోగ్యం, సమగ్ర ప్రగతికి బోర్డు అందించిన విశేష సేవలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. హైదరాబాద్ నగరం నిరంతరం విస్తరిస్తున్న నేపథ్యంలో నీటి భద్రతకు, విలువైన జల వనరుల సుస్థిర నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఎల్‌నినో ప్రభావం, ఉత్పన్నమవుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, మంచినీటి ఎనరులను పరిరక్షించేందుకు, గృహావసరాలకు సంబంధం లేని ఇతర అవసరాల కోసం మంచినీటి వినియోగాన్ని తగ్గించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ రోజు నుంచి డయల్ గ్రీన్ ట్యాంకర్ గ్రీన్ ట్యాంకర్ ఆపరేషన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించడాన్ని ముఖ్యమంత్రి అభినందిస్తూ సుస్థిర నీటి నిర్వహణ దిశగా ఇది సరైన సమయంలో చేపట్టిన కీలకమైన కార్యక్రమమని అభివర్ణించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్ బికి అభినందనలు తెలియజేస్తూ?ప్రభుత్వ శాఖలు, పరిశ్రమలు, నిర్మాణ సంస్థలు, వాణిజ్య సంస్థలు తమ తోటల పెంపకం, నిర్మాణ పనులు, పారిశ్రామిక అవసరాల కోసం శుద్ధి చేసిన మురుగునీటిని మరింత విస్తృతంగా వినియోగించాలని కోరారు. దీనివల్ల మంచినీటిపై ఆధారపడటం తగ్గడంతో పాటు, అత్యవసర గృహావసరాలకు మంచినీరు అందుబాటులో ఉండేలా చూడవచ్చని పేర్కొన్నారు. నీటి సంరక్షణను సమిష్టి బాధ్యతగా స్వీకరించాలని, సుస్థిరమైన, నీటి భద్రత కలిగిన హైదరాబాద్ నిర్మాణంలో భాగస్వాములై ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రజలకు, సంబంధిత భాగస్వాములందరికీ పిలుపునిచ్చారు.కోర్ అర్బన్ రీజియన్ ప్రజలకు సేవలందించే లక్ష్యంతో హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్ బి తన ప్రస్థానంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఘనంగా ఎన్ఆర్ఐ పాలసీ జెండా ఆవిష్కరణ

గల్ఫ్ కార్మికుల సమస్యలపై గళం విప్పిన ఎన్ఆర్ఐలు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ రూరల్ మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో ఆదివారం ఎన్ఆర్ఐ పాలసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన గల్ఫ్ ఎన్ఆర్ఐలు జెండాను ఆవిష్కరించి గల్ఫ్ కార్మికుల హక్కుల కోసం గళం విప్పారు.ఈ సందర్భంగా గల్ఫ్ ఎన్ఆర్ఐలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 500 కోట్ల రూపాయలతో ఎన్ఆర్ఐ?పాలసీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గల్ఫ్ దేశాల్లో పని చేస్తూ ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో చనిపోయే ఎన్ఆర్ఐల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గల్ఫ్ లో ఎన్ఆర్ఐ లు చనిపోతే ప్రభుత్వం 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.గల్ఫ్ కు వెళ్లే యువత నకిలీ ఏజెంట్ల చేతిలో మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత నకిలీ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని సూచించారు. వీసా సరైందో కాదో ముందే గమనించి, పూర్తిగా తెలుసుకొని వెళ్లాలని హితవు పలికారు. ఒక దేశానికి, ఒక ఉద్యోగం కోసం చెప్పి మరో ఉద్యోగం ఇప్పించి నకిలీ ఏజెంట్లు మోసాలు చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. గల్ఫ్ లో ఉన్న తెలంగాణ బిడ్డల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎన్ఆర్ఐ పాలసీ అమలుతోనే గల్ఫ్ కార్మికులకు భరోసా కలుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఏసీ అబుదాబి కో ఆర్డినేటర్ చిటికెల జలంధర్, ఎన్ఆర్ఐ?సభ్యులు సమ్మెట మల్లేష్, కాపు జగన్,?చిటికెల రాజు, పులి బాలయ్య, సర్పంచ్ మోహన్, ఉప సర్పంచ్ శ్యామ్ తో పాటు గ్రామస్తులు, గల్ఫ్ నుండి వచ్చిన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డుపై ధాన్యం ఆరబెట్టడంతో ప్రమాదాల ముప్పు

రైతులు పోలీసులకు సహకరించాలని

సదాశివ నగర్ ఎస్సై పుష్పరాజ్

సదాశివనగర్, బతుకమ్మ : రైతులు రోడ్డుపై ధాన్యం పోయడం వల్ల వాహనాలు అదుపుతప్పి తీవ్ర రోడ్డు ప్రమాదాలు ప్రాణ ఆస్తి నష్టం వాటిల్లే అవకాశం ఉందని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ అన్నారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రంలో కొన్ని గ్రామాలో వరి కోతలు జోరుగా సాగుతున్న వేళ రైతులు ధాన్యాన్ని ఎండబెట్టే పనుల్లో మునిగిపోయారని అయితే కొన్ని గ్రామాలలో కొందరు రైతులు తమకు కేటాయించిన కల్లాల్లో కాకుండా రోడ్డుపైనే వారి ధాన్యాన్ని ఎండబెడుతున్నారని తుది అటువైపు వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. రోడ్డుపై ధాన్యం ఆరబెట్టడంతో రాత్రి వేళల్లో ప్రమాదం జరిగే అవకాశం దని, పగటిపూట రోడ్డుపై ఉన్న ధాన్యం కుప్పలు కనిపించిన రాత్రివేళ వాహనదారులకు ఇబ్బందులు తప్పదం లేదన్నారు. వాహనాలు ధాన్యం కుప్పల పైకి వెళ్లడం లేదా రోడ్డు కనిపించక రోడ్డు కిందికి వెళ్లి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది ద్విచక్ర వాహనదారులకు కూడా ఇలాంటి పరిస్థితుల్లో ప్రమాదం జరిగే ముప్పు ఉంది. రాళ్లు కట్టెలు పెడితే ప్రమాదమే రోడ్డుపై ధాన్యం పోసిన కొందరు రైతులు వాహనదారులకు కనిపించేలా హెచ్చరికలు పెట్టకుండా రాళ్లు కట్టెలు పెడుతున్నారని సరైంది కాదన్నారు. రైతులు వీలైనంత వరకు తమకు కేటాయించిన కల్లాల్లోనే ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలి. ఇటీవల కొంతమంది రహదారిపై వడ్ల మొక్కలు ఇతర ధాన్యాన్ని ఆరబెడుతున్నట్టు మా దృష్టికి వచ్చిందని ఇది చట్టరీత్యా నేరమని ప్రమాదకరమని అన్నారు. దీనివల్ల ప్రాణనష్టం జరిగితే దానికి పూర్తి బాధ్యతలు ధాన్యం ఆరబెట్టిన వారేనన్నారు ఇకపై ఎవరు ప్రధాన రహదారిపై గ్రామ రహదారులపై ధాన్యం మారబెట్టరాదని



నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసు నమోదు చేసి జరిమానా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై పుష్పరాజ్ తెలిపారు?

ఆర్మీ మాజీ సైనికుడు మాలవత్ సీతారామ్ కు ఘన స్వాగతం

నిజామాబాద్ రైల్వే స్టేషన్‌లో రియల్ టైగర్స్ సైనికుల ఆధ్వర్యంలో ఘన సన్మానం

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : భారత సైన్యంలో 17 ఏళ్ల పాటు అంకితభావంతో సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన నిజామాబాద్ నగరా నికి చెందిన మాజీ సైనికుడు సీతారామ్ నిజా మాబాద్ రైల్వే స్టేషన్‌లో ఘన స్వాగతం లభిం చింది. దేశ రక్షణ ధ్యేయంగా సుదీర్ఘకాలం సై న్యంలో విధులు నిర్వర్తించి స్వస్థలానికి చేరుకున్న సీతారామ్ కు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రియల్ టైగర్స్ సైనికులు, వారి కుటుంబ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలతో అభినందించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సైన్యంలో 17 ఏళ్ల పాటు విశిష్ట సేవలందించిన సీతారామ్ ను రియల్ టైగర్స్ సభ్యులు అభినందించారు. దేశ సరిహద్దుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ రక్షణ కోసం నిరంతరం శ్రమించే సైనికుల సేవలు వెలకట్టలేనివని??సైనికుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏఎస్ఐ బన్సీలాల్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రియల్ టైగర్స్ సైనికులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని సీతారామ్ కు అభినందనలు తెలియజేశారు. దేశ సేవ చేసిన సైనికుడికి లభించిన ఈ ఆత్మీయ స్వాగతం రైల్వే స్టేషన్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద కేటీఆర్‌కు ఘన స్వాగతం







భారీ ఎత్తున తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు..

రూరల్ ఇంచార్జ్ బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

ఇందల్వాయి నవంబర్ 1 బతుకమ్మ :అదిలాబాద్ జిల్లాలో రైతు గర్జన సదస్సుకు బయలుదేరి వెళుతున్న బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావుకు ఆదివారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద రూరల్ ఇన్చార్జి మాజీ జెడ్పీటిసి బాజిరెడ్డి జగన్ మోహన్ పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం తెలిపారు, స్వాగత కార్యక్రమానికి నిజామాబాద్ రూరల్ మండలం తో పాటు నిజాంబాద్ అర్బన్ ప్రాంతానికి చెందిన బి ఆర్ ఎస్ నేతలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు, అలాగే నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని సిరికొండ, ధర్పల్లి, డిచ్పల్లి, జక్రాన్ పల్లి, మోపాల్, తదితర మండలాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులతోపాటు సర్పంచ్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పెద్ద ఎత్తున తరలివచ్చారు, ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఇన్చార్జ్ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ రైతులకు హరిగోశ పెడుతున్న కాంగ్రెస్ సర్కార్ 2028లో గల్లంతు కావడం ఖాయమని జోస్యం చెప్పారు, ఈ కార్యక్రమంలో చిలువరి గంగదాసు, ఉంగరాల శ్రీనివాస్, లింగంపల్లి రాజేందర్, నామల గంగాధర్, సక్కరికొండ కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, పద్మారావు, మాజీ ఎంపీటీసీ చింతల దాసు, బొక్క గంగాధర్, క్రాంతి, శెట్టి బిరిష్, తదితరులు పాల్గొన్నారు

హై కోర్టు న్యాయమూర్తిని కలిసిన న్యాయవాదులు



నిజామాబాద్ లీగల్, బతుకమ్మ : తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ నామావరపు రాజేశ్వర్ రావు ను నిజామాబాద్ జిల్లా పరిపాలన న్యాయమూర్తిగా నియమితులైన సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమంలో న్యా యవాది పరిషత్ న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాద పరిషత్ జిల్లా అధ్య క్షులు మల్లేపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా లో పర్యటించవల్సిందిగా జిల్లా కోర్టు సమస్యల పరిష్కారానికి కృషి చేయాసిందిగా కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నీలకంఠ రావు, న్యాయవాదులు, రాజ్ కుమార్ సుబేదార్, జగదీశ్వర్ రావు, జీ.వి. కృపాకర్ రెడ్డి, ఎం.గోవర్ధన్, ఆకుల రమేష్, విక్రం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ వారి ఆధ్వర్యంలోపల్లె నిద్ర



నందిపేట్ బతుకమ్మ.నిజామాబాద్ సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున ఎస్సై వినయ్ ఆధ్వర్యంలో మొదటగా జిజి నడ్మడ గ్రామం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతోకలిసి గ్రామ పంచాయతీ భవనం లొ సదస్సు నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది అదేవిధంగా సైబర్ క్రైమ్ పై అవగాహన మరియు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి , మత్తుపదార్థాల నివారణ మరియు డయల్ 112 పై వారికి అవగాహన కల్పించి . గల్ఫ్ ఏజెంట్ల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించడం జరిగింది. అక్కడే బస చేసి ఉదయం చాయ్ పే చర్చ తో ప్రజలతో మమేకం కావడం జరిగింది.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంజీవ్,ఉప సర్పంచ్ మహిపాల్ , వార్డ్ సభ్యులు గ్రామ ప్రజలు, గ్రామ పోలీస్ అధికారి దుర్గా శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



అక్రమ ఇసుక దందాపై
బిచ్కుంద పోలీసుల కొరడా..

- ట్రాక్టర్ సీజ్, కేసు నమోదు

బతుకమ్మ: బిచ్కుంద:కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం హస్గుల్ గ్రామ శివారులో యథేచ్ఛగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణాపై బిచ్కుంద పోలీసులు ఉక్కుపాదం మోపారు.

ఘటన వివరాలు:

హస్గుల్ గ్రామ పరిధిలోని మంజీరా నది నుండి అనుమతులు లేకుండా అక్ర మంగా ఇసుకను తోడుతూ ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారనే పక్కా సమాచారం బిచ్కుంద పోలీసులకు అందింది. దీంతో బిచ్కుంద ఎస్ఐ గుండెల రాజు ఆధ్వ ర్యంలో పోలీస్ సిబ్బంది శుక్రవారం రాత్రి ఆకస్మికంగా దాడులు నిర్వహిం చారు.ఈ దాడుల్లో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి రవాణా పర్మిట్ లే కుండా ఇసుక తరలిస్తున్న మా 17 ఎ 6950 నంబర్ గల ట్రాక్టర్ ట్రాలీని అదుపులోకి తీసుకున్నారు. ట్రాక్టర్ ను సీజ్ చేసి బిచ్కుంద పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ మేరకు సంబంధిత డ్రైవర్ మరియు యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎస్ఐ గుండెల రాజు హెచ్చరిక:

ఈ సందర్భంగా బిచ్కుంద ఎస్ఐ గుండెల రాజు మాట్లాడుతూ..
"బిచ్కుంద మండలంలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదు. చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. వాహనాలు సీజ్ చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. ఇసుక మాఫి యాకు సహకరించే వారిపై కూడా చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణాపై సమాచారం తెలిస్తే వెంటనే 100 కు గానీ, బి చ్కుంద పోలీస్ స్టేషన్ కు గానీ సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



ఘనంగా బోనాలు



ఇందూర్, బతుకమ్మ :నగరంలోని ఎల్లమ్మగుట్ట బొబ్బిలిగల్లి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది దసరా దీపావళి మధ్య రెండో ఆదివారం బోనాల పండుగను నిర్వహిస్తామని పేర్కొన్నారు. నగరంలోని పల్లె వాతావరణం ప్రతిబింబించేలా మహిళలు అందంగా ముస్తాబై బోనాల తీసి ఊరేగింపు నిర్వహించామన్నారు. ప్రతి ఒక్కరు సుఖశాం తులతో ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంట సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ గుట్ట మున్నూరు కాపు సంఘం సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్ సూపరిండెంట్‌ను పరామర్శించిన ప్రశాంత్ రెడ్డి



మోర్తాడ్, బతుకమ్మ :ఇటీవలే పత్ని వియోగం చెందిన నిమ్స్ హాస్పిటల్ సూపరిండెంట్ సత్యనారాయణను మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. గత రెండు రోజుల క్రితం సత్య నారాయణ భార్య అనారోగ్యంతో కాలం చేశారు. దాంతో సత్యనా రాయణ సొంత గ్రామం అయిన శెట్పల్లికి వెళ్లి ఆయనను పరామ ర్శించారు. ఎమ్మెల్యే తన సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

కిడ్నీ ట్రాన్సప్లాంటేషన్ కై రూ.5 లక్షల ఎల్ఓసీ అందజేత

మెండోరా, బతుకమ్మ :కిడ్నీ సంబంధిత సమస్యతో భాధపడుతూ చికిత్స పొందుతూ కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ సర్జరీ అవసరమౌతున్న అనురాధ అనే మహిళకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఎల్ ఓ సీ మంజూరు చేయించి ఇచ్చారు.
హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మెండోరా మండలం దూదిగామ్ గ్రామానికి చెందిన అనురాధ అనే పేషంట్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ ఎఫ్) ద్వారా రూ.5 లక్షల ఎల్ఓసీని వేముల మంజూరు చేయించారు. అట్టి ఏల్ ఓ సీ పత్రాన్ని ప్రశాంత్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతూ అనురాధ కుటుంబం వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ఉన్నారని ఎమ్మెల్యే అనుచరులు ఆయనకు తెలియజేయగా స్పందించి రూ. 5 లక్షల ఎల్ ఓ సీని మంజూరు చేయించి భాదిత కుటుంబానికి అందించి ఆర్థికంగా ఆడుకొన్నారు. తమకు ఎల్ఓసీ మంజూరు చేయించి ఆర్థిక భరోసా కల్పించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బాధితుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



ఇజ్రాయిల్ తెలంగాణ అసోసియేషన్ ట్రేజరర్‌గా బర్రె సందీప్



వేల్పూర్, బతుకమ్మ :ఇజ్రాయిల్ దేశంలో ఉపాధి పొందుతున్న ప్రవాస తెలంగాణ భారతీ యుల సమస్యల పరిష్కారానికి గాను ఏర్పాటైన ఇజ్రాయిల్ తెలంగాణ అసోసియేషన్ (ఐటీఏ) కార్యవర్గంలో బర్రె సందీప్ ట్రేజరర్ గా ఎన్నిక య్యారు. ఇటీవలే ఐటీఏ ఎన్నికలను నిర్వహిం చగా 237 ఓట్ల మెజారీటీతో తన ప్రత్యర్థి చౌహన్ రమేష్ పై 644 ఓట్లు సాధించి విజయం సాధించారు. వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన వ్యక్తి బర్రె సందీప్ ఐ టీ ఏ ట్రేజరర్ గా విజయం సాధించడం విశేషం.